RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 387 | 29 శుక్రవారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ఎన్టీఆర్ కలలను సాకారం చేయడానికి

# కట్టుబడి ఉన్నాం

## : మోదీ

- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మోదీ నివాళి
- అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా పని చేశారని కితాబు
- ఎన్టీఆర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య



విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత సీఎం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళి అర్పించారు. పేద, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ పని చేశారని కితాబునిచ్చారు. ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం పేదల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని అన్నారు.
చిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని మోదీ కొనియాడారు. ఎన్టీఆర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ కన్న కలలను సాకారం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## సీఎం పదవి నుంచి

# తప్పుకుంటున్నా

## : సిద్ధరామయ్య ప్రకటన



కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నానని సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. సిద్ధరామయ్య నివాసంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, పలువురు కీలక కాంగ్రెస్ నేతలతో బ్రేక్ ఫాస్ట్ సమావేశం ముగిసింది. అనంతరం సిద్ధరామయ్య మీడియా ముఖంగా సంచలన ప్రకటన చేశారు. సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నట్టు ప్రకటించారు. ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడానికి తనకు లోపల ఎలాంటి బాధ లేదని సిద్ధరామయ్య తెలిపారు. తనకు ఇంత కాలం సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కేబినెట్ ను రద్దు చేయబోతున్నానని వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటలకు గవర్నర్ అపాయింట్ మెంట్ తీసుకున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి పగ్గాలను చేపట్టేందుకు డీకే శివకుమార్ తొలి నుంచి కూడా తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు ఆయనకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. కర్ణాటక తదుపరి సీఎంగా డీకే బాధ్యతలు చేపట్టడం ఇక లాంఛనమే.

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది: అశ్వినీ వైష్ణవ్



తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయని అన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయని అన్నారు. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైళ్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో రీజనరేటివ్ బ్రేకింగ్ ఉంటుందని అన్నారు. రైలు బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని అన్నారు.

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

## కేంద్రానికి కొలీజియం సిఫార్సు

సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు.
సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ




జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం,
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు.
ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

## తెలంగాణకు చంద్రబాబు లాంటి నాయకుడి దిశానిర్దేశం అవసరం

## : మహానాడులో జ్యోత్స్న



అవసరమని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న అన్నారు. మహానాడు సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణకు టీడీపీ అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణకు నారా లోకేశ్ వంటి యంగ్ డైనమిక్ లీడర్ కావాలని అన్నారు. లోకేశ్ ఏపీ విద్యా శాఖ మంత్రిగా ఉన్నారని, కానీ తెలంగాణలో విద్యా శాఖకు ప్రత్యేక మంత్రి లేరని విమర్శించారు.తెలంగాణలో 22 ఏళ్లుగా టీడీపీ అధికారంలో లేకపోయినా తాము పార్టీని వీడకుండా జెండా పట్టుకుని నిలబడ్డామని పేర్కొన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. మహానాడులో భాగంగా తెలంగాణ విద్యాభివృద్ధి అనే తీర్మానాన్ని ఆమె ప్రవేశపెట్టారు.ప్రజలకు సామాజిక న్యాయాన్ని దివంగత ఎన్టీఆర్ కల్పిస్తే, ఆ తర్వాత చంద్రబాబు విస్తృత అవకాశాలు ఇచ్చారని పేర్కొన్నారు. నారా లోకేశ్ భవిష్యత్తు నైపుణ్యాన్నితీర్చిదిద్దుతున్నారని అన్నారు. దానిని తెలంగాణకు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో టీచర్ పోస్టుల భర్తీని పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేయాలని జ్యోత్స్న డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ జయంతి

## : ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళి



దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో గురువారం ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయన మనవడు, ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుష్పాంజలి ఘటించారు.ఈరోజు ఉదయం 6 గంటల ప్రాంతంలో జూనియర్ ఎన్టీఆర్ తన తాత సమాధి వద్దకు చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన రాకతో అక్కడకు పెద్ద ఎత్తున చేరుకున్న అభిమానులు 'జై ఎన్టీఆర్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఎన్టీఆర్ ఘాట్ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొనగా, పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు.

## వేసవి సెలవులు: తిరుమలకు పోటెత్తిన భక్తులు.. కంపార్ట్‌మెంట్లు ఫుల్



తిరుమల శ్రీవారి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. వేసవి సెలవుల కారణంగా తిరుమలకు భక్తులు పోటెత్తడంతో రద్దీ కొనసాగుతోంది. నిన్న ఒక్కరోజే 89,403 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీవారి హుండీ ఆదాయం కూడా భారీగా నమోదైంది. ఒక్కరోజే రూ.4.99 కోట్లు కానుకల రూపంలో వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది.వివిధ విభాగాల వారీగా టీటీడీ విడుదల చేసిన వివరాల ప్రకారం, బుధవారం 49,958 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. అదేవిధంగా, 4.22 లక్షల శ్రీవారి లడ్డూలను విక్రయించారు. తిరుమలకు వచ్చే భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాన్ని 2.52 లక్షల మంది స్వీకరించగా, 3,603 మందికి వైద్య సేవలు అందించారు.భక్తుల రద్దీ కారణంగా సర్వదర్శనం కోసం వేచి ఉండే సమయం గణనీయంగా ఉంది. టోకెన్లు లేని సర్వదర్శనం కోసం కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు బయట కృష్ణ తేజ గెస్ట్ హౌస్ వరకు విస్తరించాయి. సర్వదర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in


# వీర సావర్కర్ పోరాట చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

## భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు



హైదరాబాద్, మే 28: ప్రతి ఒక్కరూ దేశభక్తి, జాతీయ భావాన్ని కలిగి ఉండాలని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. వీర సావర్కర్ దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు వినాయక్ దామోదర్ వీర్ సావర్కర్ 143వ జయంతిని గురువారం కాచిగూడలో భజరంగ్ సేన ఘనంగా నిర్వ హించింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత వై. కృష్ణ తో కలిసి సావర్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. దేశంకోసం వీర సావర్కర్ చేసిన పోరాటం నేడు ప్రతి భారతీయుడు తెలుసుకోవాలన్నారు. ఆంగ్లేయులు విధించిన అతి భయంకరమైన శిక్షను అనుభవించి అండమాన్ జైల్లో క్రూరమైన శిక్షను విధించినా ఏమాత్రం వెరవ కుండా పోరాడిన మహానీయుడని కొనియాడారు.సావర్కర్ పుస్తకాలు, సినిమా చూడాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. వీర సావర్కర్ దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. సావర్కర్ పుస్తకాలు, సినిమా చూస్తే ఆయన త్యాగాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

# జూన్ 3న గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, మే 28: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ(జీహెచ్ జే ఎంఏసీ హెచ్ సీ) సర్వసభ్య సమావేశం జూన్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభ లో జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేందుకు ఇటీవల ప్రక్రియను ప్రారంభించిన సందర్భంలో జరుగుతున్న ఈ సర్వసభ్య సమావేశం అత్యంత కీలకమైనదని, సొసైటీ సభ్యులందరు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని వారు ఒక ప్రకటనలో కోరారు.జీహెచ్ఎంసీ పరిధిలో పని చేస్తున్న దాదాపు 1350 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని,వీరిలో అత్యధిక శాతం జర్నలిస్టులు ఇరవై నుంచి 30 ఏళ్ళ సీనియారిటీ కలిగి ఉన్నారని పేర్కొన్నారు. 2008 నుంచి ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉండి ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, కొంతమంది సీనియర్ పాత్రికేయులు ఇళ్ళస్థలాలు పొందకుండానే చనిపోయారని వారు తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జూన్ 3న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఇళ్ళస్థలాల సమస్య పై చర్చించి ఇళ్ళస్థలాల సాధనకు కార్యాచరణను రూపొందిస్తామని, ఇందుకోసం సీనియర్ సభ్యులతో కమిటీ వేస్తామని వారు పేర్కొన్నారు.

# విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపికైన సీనియర్ జర్నలిస్ట్

## జూలూరు పుండరీచారి

## – ఈనెల 31న మంత్రి సీతక్క చేతులు మీదుగా అవార్డు ప్రధానం



అంబర్ పేట, మే 28: సీనియర్ జర్నలిస్ట్ జూలూరు పుండరీ చారి విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపికయ్యారు.అంబర్ పేటకు చెందిన పుండరీ చారి గత 33 ఏళ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. జర్నలిస్టుగా మరో వైపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసామని విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ (వి కెసి) వ్యవస్థాపకుడు విశ్వనాథుల పుష్పగిరి,వికేసి దశాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ వై రమేష్ చారిలు తెలిపారు. ఈనెల 31న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు జరిగే వికేసి దశాబ్ది వేడుకల్లో ఈ అవార్డు ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ అవార్డు ను ఆయన అందుకుంటారని వారు తెలిపారు ఈ సందర్భంగా పుండరీ చారి మాట్లాడుతూ మా మాతృమూర్తి జూలూరు అనసూర్య జ్ఞాపకార్థం స్వగ్రామమైన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో గత 25 ఏళ్లుగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తనకు విద్య బుద్ధులు నేర్పిన తడకమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి, ఆ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తనవంతు చేయూతను అందిస్తున్నానని ఆయన తెలిపారు. తాను నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి విశ్వ కర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో తన బాధ్యతలు మరింత పెరిగాయని ఆయన పేర్కొన్నారు. అవార్డుకు ఎంపిక చేసినందుకు వికెసి నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## – ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




మర్రిగూడ.మండల కేంద్రం సిపిఐ .ఆఫీసులో మండల కౌన్సిల్ సమావేశం చల్ల పాండురంగారావు అధ్యక్షత జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ శ్రీ శాసనమండలి సభ్యులు మీాజ. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం గారు హాజరై వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా తీసుకోవాలని .రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇండల్లో ఎక్కడ లేని నిబంధనలు పెట్టి అర్హులైన వారు లబ్ధి పొందలేకపోయారని జూన్లో రెండో విడుద ఇచ్చే ఇందిర మైండ్లు న్యాయబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు.ఇవ్వాలని అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించాలని వారన్నారు .కేంద్రంలో మోడీ బిజెపిపాలనలో పేద మధ్య తరగతి ప్రజల బ్రతుకులు భారంగా మారాయి...... సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు...... దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ జనాభాలో 80 శాతం గా ఉన్న పేదలు మధ్యతరగతి ప్రజల యొక్క జీవితాలు బ్రతకడం. భారంగా మారిందని సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నాయనివిమర్శించారు మర్రిగూడ మండల కౌన్సిల్ సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగి ఆకాశం అంటుతున్నాయని సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలు అల్లకోలాలంగా మారాయని విమర్శించారు జీఎస్టీ పేరుతో పేదలపై భారాల మీద భారాలు వేస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశాన్ని దేశ సంపదను దళారుల పాలు చేస్తున్నారని విమర్శించారు దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశభక్తి నటిస్తూ దేశ ప్రజలపై కపట ప్రేమను వలకబోస్తూ దేశంలో రోజురోజుకు పెరిగిపోతుంది నిరుద్యోగం పెన్ సవాల్గా మారిందని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆందోళనతో జీవిస్తున్నారని ఒకవైపు రైతులు పంటలో గిట్టుబాటు ధర లేక పెరుగుతున్న ఎరువుల ధరతో ఆందోళన చెందుతున్నారని మరోపక్క వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలు బతుకుల అస్తవ్యస్తంగా మారాయని కార్మిక వర్గం మొత్తం ఆందోళనతో జీవిస్తున్నారని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ సంపదను పేదలు సామాన్యులు గాక కార్పొరేట్ కంపెనీలకు పంచడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని . మోడీ విధానాల పట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో .. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి నలభరాజు రామలింగయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్, ఆకుల రఘుమయ్య, జక్కలి అంజయ్య, కొట్టాల సర్పంచి కల్లెట్ల లింగయ్య, అయితే గోని వెంకటయ్య, బాలకిషన్ అల్వాల్ నరసింహ బోడ అంజయ్య అబ్బన గోనీ కృష్ణయ్య ఎండి నజీర్ బొల్లం యాదయ్య చిలివేరు రామచంద్రం మేతరి యాదయ్య మహేందర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు




# ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

## జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్



హైదరాబాద్, మే 28: బీసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పార్టీలకతీతంగా బీసీలందరూ ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నింబోలిఅడ్డ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, తదితర పార్టీల నేతలు బీసీ సంఘాలతో కలిసి ఉద్యమించాలని అప్పుడే ప్రభుత్వాలు దిగివచ్చి బీసీల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. కులగణన విషయంలో సుప్రీంకోర్టు తీర్పు బీసీ వ్యతిరేక పార్టీలకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం దక్కాలని అన్నారు. బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.8వేల కోట్లను విడుదల చేయకుండా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆయన విమర్శించారు. బీసీ విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమలో బీసీ నేతలు పి.కృష్ణ, ముత్యాలరావు, భూషణ్ భాస్కర్, డాక్టర్ ప్రశాత్ నిమ్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం




హైదరాబాద్, మే 28: కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్లో లో బీసీ సంక్షేమానికి రూ.2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50శాతం కోటా ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ పథకాలకు 60శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలలో అమలు చేస్తున్న పీజురీయింబర్స్మెంట్, గురుకుల పాఠశాలలు దేశమంతా అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



నల్గొండ జిల్లా : శాలిగౌరారం మండలం చీ+ కొత్తపల్లి గ్రామా వాస్తవ్యులు దీ=గా పార్టీ సీనియర్ నాయకులూ సిరిపంగి బాలకృష్ణ గారి కుమార్తె వేదంజలి నూతన పట్టు వస్త్రాలంకారణ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు చిప్పలపల్లి యాదగిరి మరియు సీనియర్ జర్నలిస్ట్ రోడ్డ నాగరాజు , బాల్గురి సాగర్ , బారిగేలా రమేష్ , చెడె సైదులు , చిప్పలపల్లి సురేష్, దాసరి ప్రవీణ్ తదితరులు

# పిట్టలగూడెం రోడ్డుపై విరిగిపడిన చెట్లు: తక్షణమే తొలగించిన వార్డు మెంబర్ పాలడుగు సైదమ్మ–శేఖర్



హైదరాబాద్ స్టేట్. గుర్రంపోడ్ మేజర్ న్యూస్ : గుర్రంపోడ్ మండల పరిధిలోని పిట్టలగూడెం గ్రామంలో అకాల వర్షం, ఈదురు గాలుల బీభత్సానికి భారీ వృక్షాలు నేలకొరిగాయి. ముఖ్యంగా పిట్టలగూడెం – చామలేడు ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడటంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రహదారి దిగ్బంధంపై సమాచారం అందుకున్న 7వ వార్డు మెంబర్ పాలడుగు సైదమ్మ–శేఖర్ గారు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్వంత చొరవతో జెసిబి (జీజదీ) వాహనాన్ని రప్పించి, యుద్ధప్రాతిపదికన రహదారిపై ఉన్న చెట్లను, కొమ్మలను తొలగించారు.రోడ్డును పూర్తిగా క్లియర్ చేసి, రాకపోకలను పునరుద్ధరించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆపద సమయంలో తక్షణమే స్పందించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించిన వార్డు మెంబర్ శేఖర్ గారి సేవా నిరతిని మరియు మానవత్వాన్ని స్థానికులు, వాహనదారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బొల్లం సత్యనారాయణ, మర్లల రమేష్, పాలడుగు శశిధర్, బాణాల రామకృష్ణారెడ్డి,బొమ్ము అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
29 శుక్రవారం మే 2026

# ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికం కానుంది
## : మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు



హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 28లి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే అత్యుత్తమ మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిర అభివృద్ధి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.

# కర్నాటి ప్రమీల మృతిపై సంతాపం తెలిపిన మర్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 28:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి తల్లి, మాజీ జెడ్పీటీసీ కవిత అత్త కర్నాటి ప్రమీల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి రంగాపూర్ గ్రామానికి చేరుకుని ప్రమీల భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమీల మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు కూడా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో రాజు నాయక్, గోవర్ధన్ రెడ్డి, కోటి నాయక్, జంగా రెడ్డి, రాంరెడ్డి, మహేష్ గౌడ్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ సమీక్ష



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 28:-
షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సందర్శించి, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని పరిశీలించారు. మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ మరియు రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారులతో సమావేశమైన అదనపు కలెక్టర్, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం నాణ్యత పరిశీలన, తూకం మరియు రవాణా ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఆలస్యం లేకుండా సహకరించాలని ఆదేశించారు. అలాగే జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ మరియు జిల్లా పౌర సరఫరాల అధికారికి ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వారం రోజుల వ్యవధిలో కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారికి సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేలా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకాన్ని అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలపై గ్రామ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.





ఈరోజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసార్వభౌమ నటరత్న నిరుపేదలకు కూడు.గుడు.గుడ్డ. రెండు రూపాయలకే కిలో బియ్యం ఆనాడు అన్నగారు చేసిన సేవలనుస్మరించుకుంటూఅన్ననందమూరి తారక రామారావు గారి
103 వ జయంతి ఇసందర్భంగా ఎన్టీఆర్ ఘాట్లో నివాళులర్పించి9ా తెలుగుదేశం పార్టీ తెలంగాణ కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో వర్చువల్ మహానాడు 2026 సభ రక్తదాన శిబిరంలో ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న సంధ్య పోగు రాజశేఖర్ అన్న ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి × తెలుగుదేశం పార్టీ తెలంగాణ

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన నాయకుడు బాల్క సుమన్



హైదరాబాద్ ఎస్టేట్ 28మే
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన నాయకుడు పెద్దపల్లి మాజీ ఎంపీ, మాజీ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్న అని చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ అన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై, ఉద్యమ నాయకుడిగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బాల్క సుమన్, యువతకు ఆదర్శప్రాయ నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక వసతులు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకొని, సామాన్య ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపించిన నాయకత్వం బాల్క సుమన్ దని కొనియాడారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న బాల్క సుమన్ కి ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని డాక్టర్ రాజా రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ సంధ్యా రాణి, కౌన్సిలర్స్ భూమా గౌడ్, శశి, కృపానందం, కొప్పి రాజా శేఖర్, స్వర్ణలత బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్, జక్కా బోయిన కుమార్, అర్నె సతీష్, మాజీ కౌన్సిలర్స్ అనిల్ రావు, పారుపల్లి తిరుపతి, అలుగుల సత్తయ్య, గడ్డం రాజు, రేవెల్లి ఓదెలు, యూత్ నాయకులు లక్ష్మి కాంత్, కరుణాకర్, కొండ కుమార్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విభాగాల సమన్వయంతోనే సంస్థ ప్రగతి సాధ్యం
## మందమర్రి ఏరియా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ





హైదరాబాద్ ఎస్టేట్ 28మే
సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి అన్ని విభాగాలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం ) ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ (సిబ్బంది), అకౌంట్స్, మరియు సివిల్ విభాగాల అధికారులతో ఆయన ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల వారీగా జరుగుతున్న పనులు, సాధించిన పురోగతిపై జీ.ఎం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సింగరేణి ప్రగతిలో ప్రతి విభాగం ఒక కీలకమైనదని, అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి మందమర్రి ఏరియాను అగ్రగామిగా నిలపాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఏజీఎం ప్రసాద్, డీజీమ్ పర్సనల్ .అశోక్, డీజీమ్ కిరణ్ కుమార్, సివిల్ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అన్ని గనుల సంక్షేమ అధికారులు, సివిల్ అధికారులు, అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్‌కు వనస్థలిపురంలో జయంతి వేడుకలు





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 28:-
మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ, ముదగోని లక్ష్మి ప్రసన్న, వెంకట్ గాంధీ, రాజుబాబు, ఏఎంసీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, రామారావు, గణేష్ నాయక్, డివిజన్ అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కె. శశిధర్ రెడ్డి, కసోజు శ్రీనివాస్, జంగీర్ బాబు గౌడ్, వెంకట్రామ్ రెడ్డి, భుజంగ రెడ్డి, నోముల కృష్ణ గౌడ్, వెనులయ్య గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.
నేతలు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగించిన మహానేత అని కొనియాడారు. తెలుగు జాతికి ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చిన అరుదైన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సేవా భావం, ప్రజా సంక్షేమ విధానాలు తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో నందమూరి తారక రామారావు కి ఘన నివాళి.







మహానాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి వేడుకలను అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆయనకు భావోద్వేగపూరితమైన నివాళులర్పించింది.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి మే 28వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా జరపాలని తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు పాల్గొని, ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ఎన్టీఆర్ గారు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి చాటిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. "ఆయన పరిపాలనా కాలం ప్రజారంజక పరిపాలనకు ఒక నమూనా. ఆయన అందించిన సేవలు, సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయి. తెలుగు సమాజానికి ఆయన చేసిన విశిష్ట సేవలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ఇ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు వెంకట నారాయణ, అశోక్ కుమార్, ఎస్.ఐ. రవికుమార్ లతో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని, ఘన నివాళులు అర్పించారు.

## మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిని సన్మానించిన

= తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ





( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 28:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ గూడా గ్రామ సర్పంచ్, తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ... మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మునగపాటి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే ప్రధాన కార్యదర్శిగా నాగారం సర్పంచ్ లింగం ఉపాధ్యక్షుడిగా అరుణ గోపాలను ఎన్నుకున్న సందర్భంగా ... మాణిక్యమ్మ గూడా సర్పంచ్, తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు పాల్గొన్నట్టుగా తెలియజేశారు

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన క్యారగారి శ్రీధర్



(హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరంప్రతినిది కృష్ణచారీ మే 28:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన క్యార గారి శ్రీధర్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది అలాగే టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించడం జరిగింది . ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రేతం ని కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఎంసి వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ మరియు కాంగ్రెస్ నాయకులు మాధారి భాస్కర్ పాల్గొన్నారు

## మహేశ్వరంలో బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎసిపి జానకి రెడ్డి






హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 28:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో బక్రీద్ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహేశ్వరం జామా మజీద్ ఇమామ్ సహాబ్ హాఫీజ్ సయ్యద్ అహ్మద్ అలీ ముస్లిం మత గురువులు బక్రీద్ పండుగ విశిష్టత గురించి ప్రజలకు తెలియజెప్పారు బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సిరిసంపదలతో సుఖంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని రైతులు ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ సందర్భంగా మహేశ్వరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ జానకి రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, పోలీసు సిబ్బంది మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేష్ మహేశ్వరం గ్రామ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు మహేశ్వరం ముస్లిం కమిటీ తరపున అతిధులకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ సమీర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, మహేశ్వరం ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ ఫరీద్, జామా మజీద్ మౌజన్ సహాబ్ మహమ్మద్ ముష్టాక్ ఖాదిరి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, గ్రామ పెద్దలు సయ్యద్ బషారత్ అలీ, మహమ్మద్ అబ్దుల్ అజీమ్, మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, షేక్ యూనుస్, మహమ్మద్ మజీద్, గ్రామ యువకులు మహమ్మద్ అబ్దుల్ రషీద్ చాన్, మహమ్మద్ అహ్మద్, షేక్ ముజాహిద్, మహమ్మద్ రిజ్వాన్, సయ్యద్ సోహెల్ అలీ, మొహమ్మద్ మోసిన్ ఖాదిరి, మొహమ్మద్ అబ్దుల్ సబీల్,మొహమ్మద్ అబ్దుల్ నవాజ్, మహమ్మద్ మోఇస్ ఖాదిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి వేగం..

## పనులను సమీక్షించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి







హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 28:-

రంగారెడ్డి జిల్లా: రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రతిష్టాత్మక "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టు పరిధిలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఖీజణూ) కార్యాలయ భవనాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జూన్ 2 లేదా 3 తేదీల్లో నిర్వహించే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవానికి ముందుగా పనుల పురోగతిని పరిశీలించేందుకే ఈ సందర్శన నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును భవిష్యత్తులో ప్రపంచస్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఇక్కడ తీసుకునే ప్రతి నిర్ణయం, ప్రతి కార్యాచరణ గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన దృక్పథంతో పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం వేస్తున్న పునాదులపై రాబోయే రోజుల్లో ఆధునిక నిర్మాణాలు వెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.తమ ప్రభుత్వ హయాంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే నగరంగా ఫ్యూచర్ సిటీ ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేయడంతో పాటు, గ్లోబల్ ప్రెజెన్స్ కలిగిన ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చట్టం ద్వారా "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ"ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎదురైన ఆటుపోట్లు అధిగమిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ఫ్యూచర్ సిటీ తెలంగాణకే కాకుండా దేశానికే తలమానికంగా నిలిచే ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటోందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు, రాష్ట్రాలు సైతం ఆలోచించని విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్‌లో కొనసాగుతున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, పనుల పురోగతిని సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రులు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ కె. శశాంక్, ఐఏఎస్, మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు రూ 50,000 ప్రైజ్ మనీ అందజేసిన ముత్యాల రాజేష్ బాబు!



క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ బీజేపీ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) మరోసారి నిరూపించారు. చోడవరం మండలం, జుత్తాడ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి స్వరూప పట్టాలమ్మా అమ్మవారి పండుగ సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన వ్యక్తిగతంగా ప్రకటించిన రూ.50,000 (యాభై వేల రూపాయలు) భారీ ప్రథమ బహుమతిని గురువారం పట్టణంలోని నర్సింగరావుపేటలో గల ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయం నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, ముత్యాల వెంకటేశ్వరరావు గారి తనయుడు ముత్యాల రాజేష్ తన చేతుల మీదుగా విజేతగా నిలిచిన పెందుర్తి - శ్రీ మోదమాంబ జట్టుకు ఈ రూ. 50,000 నగదు పురస్కారాన్ని అందించి వారికి అభినందనలు తెలియజేశారు.

ఘనంగా ముగిసిన టోర్నీ ఎం వి ఆర్ ట్రస్ట్‌కు ధన్యవాదాలు: గత ఏప్రిల్ 6వ తేదీ నుండి మే 3వ తేదీ వరకు సుమారు 50 టీమ్స్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో యువత క్రీడా స్ఫూర్తిని చాటారు. గ్రామీణ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున టోర్నమెంట్ జరగడానికి, విజేతలకు భారీ ప్రైజ్ మనీ ప్రకటించి అండగా నిలిచిన ముత్యాల వెంకటేశ్వ రరావు(ఎం వి ఆర్) కి క్రీడాకారులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ముత్యాల రాజేష్ గారికి ఘన సత్కారం: యువతకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎం వి ఆర్ కుటుంబానికి జుత్తాడ గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు గారి తనయులు ముత్యాల రాజేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ డైరెక్టర్ దొడ్డి ప్రకాష్ గారు, చోడవరం మండల బీజేపీ అధ్యక్షులు వాసు రాజు ,

ఎం వి ఆర్ ముఖ్య అనుచరులు & చోడవరం మండల జనరల్ సెక్రటరీ గాలి శ్రీనివాసరావు తో పాటు జుత్తాడ గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరం లో ఘనంగా ఎన్ టి ఆర్ జయంతి రెండోరోజు ఉత్సాహంగా వర్చువల్ మహానాడు







సబ్బవరం మండలంలో జి ఎస్ కన్వెన్షన్ లో వర్చువల్ మహానాడు కార్యక్రమం ఎ పి ఆయిల్ సీడ్స్ పెడరేషన్ ఛైర్మెన్, పెందుర్తి నియోజక వర్గ టి డి పి ఇంచార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో జరిగిన వర్చువల్ కార్యక్రమం మహానాడురెండోరోజు ఉత్సాహంగా జరిగింది.ఈ మహానాడు కార్యక్రమాన్ని పెందుర్తి టి డి పి ఇంచార్జ్ గండి బాబ్జి ప్రారంభించారు.అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ, సందర్భంగా ఆయనశ్రీమాట్లాడుతూ పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలలో రెండు రోజులపాటు మండల పార్టీ అధ్యక్షులు పర్యవేక్షణలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో టిడిపి నేతలు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అన్నారు. అలాగే రెండో రోజు గురువారం సబ్బవరం మండలం లో ఎన్ టి ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల దేశంపార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో మండల దేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని మూడు రోడ్లు కూడలి లో గల దివంగతనేత స్వర్గీయ నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహానికి మండల దేశం పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గండి ముత్యాలనాయుడు, టి డి పి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి, జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు భరణి కాన బాబూరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్న ఎన్ టి ఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఏ ఆశయంతో ఆనాడు ఎన్ టి ఆర్ స్థాపించారో ఆ ఆశయాలను పార్టీ లక్ష్యాలను ఇప్పటి వరకు చిత్త శుద్ధితో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నడిపి స్తుండడం తో పేద ప్రజల గుండెల్లో దేశం పార్టీ పదిలంగా నిలిచి ఉందన్నారు.కార్యక్రమంలో మండలదేశం పార్టీ అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు,శ్రీటి డి పి సీనియర్ నాయకులు భరణికాన సాయినాద రావు, ఎ పి శాప్ డైరెక్టర్ పి బి వి ఎస్ ఎన్ రాజు,పి ఏ సి ఎస్ ఛైర్మెన్ గండి దేముడు బాబు, డైరెక్టర్ పల్ల తాతారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె కృష్ణం రాజు, మాజీ ఆర్ ఈ సి ఎస్ ఛైర్మెన్ కొటాన అప్పారావు,టిడిపి నాయకులు దొడ్డి ప్రకాశరావు,కరణం రామునాయుడు,రొంగలి దేముడు,కర్రి బంగారు నాయుడు,పొట్ల కృష్ణ, పి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.